Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 82 | Wednesday 26.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 82 | బుధవారం 26. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ...


# అమలు చేస్తాం

### పథకాల అమలుపై సీఎం కీలక ప్రకటన..



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అసెంబ్లీ వేదికగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని

మిగతా 2 లో



## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు....

# పట్టువస్త్రాల సమర్పణ





శ్రీకాళహస్తి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఫిబ్రవరి 25: శ్రీకాళహస్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరుగుతున్నాయి ప్రభుత్వం తరఫున శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి పట్టు వస్త్రాలను సమర్పించిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి . శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5 వ రోజు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లతో కలిసి పట్టు వస్త్రాలను దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమర్పించారు. అనంతరం మంత్రి ధ్వజ స్తంభానికి నమస్కరించుకుని స్వామి వారిని జ్ఞాన ప్రసునాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేదమంత్రోచ్చారణతో వేద పండితులు ఆశీర్వదించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, శ్రీకాళహస్తి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామారావు , ఎస్పీ హర్ష వర్ధన్ రాజు , శ్రీకాళహస్తి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ,దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా

టెక్నాలజీ పరంగా భారత్ అగ్రదేశాలకు పోటీగా నిలబడింది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే, అంతర్జాతీయ సహకార కార్యక్రమాల్లో భారత్ భాగస్వామ్యం కోసం అగ్రదేశాలన్నీ ఎదురుచూస్తున్నాయి. అందుకే, అమెరికాలో కొత్త ప్రెసిడెంట్ వచ్చీ రాగానే భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఆహ్వానం పలికారు. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇన్విటేషన్‌తో.. అమెరికా వయా ఫ్రాన్స్ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకున్న భారత్ ప్రధాని? ఫ్రాన్స్‌లో ఒక చారిత్రక కార్యక్రమాన్ని కూడా సందర్శించారు. అదే ఇప్పుడు దేశవ్యాప్తంగా కీలకమైన అంశాన్ని చర్చకు పెట్టింది. ఈ జర్నీలో మోడీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్–ఎఇఖీ ప్రాజెక్టును సందర్శించారు. "ది వే" అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన 'మినీ సూర్యుణ్ని' సృష్టిస్తున్నారు. అవును, నిజం. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్‌తో.. భూమిపై మొట్టమొదటి "మినీ సన్" అభివృద్ధి జరుగుతోందనేది ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోడీ సందర్శించిన తర్వాత ఈ 'కృత్రిమ మినీ సూర్యుడి'పై మరింత చర్చ జరుగుతోంది. నిజానికి, సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్–ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10% వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చు చేస్తోంది. ఇది మాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషన్‌పై 'మేడ్ ఇన్ ఇండియా' స్టాంప్ కనిపిస్తుంది.

ఈ ఐటీఈఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాదరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలని భావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే..ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీ–స్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది.దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు ప్రముఖ పరిశ్రమలఐటీఈఆర్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యిందిప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐటీఈఆర్ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియం–ట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే, భారత్, ఫ్రాన్స్‌లు అధునాతన అణు రియాక్టర్లపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక అణు సాంకేతికతపై ఇండో–ఫ్రెంచ్ సహకారానికి పెద్ద ప్రోత్సాహకంగా, ప్రధాని మోడీ తాజా పర్యటనలో సంతకం చేసిన మూడు అణు ఒప్పందాలలో ఇది ఒకటి. ఇందులో భాగంగా.. రెండు దేశాలు సంయుక్తంగా కొత్త తరం అధునాతన అణు రియాక్టర్లను అభివృద్ధి చేయడానికి అంగీకరించాయి.ప్రపంచానికి అపరిమితమైన క్లీన్ ఎనర్జీ సరఫరాను అందించడానికి ఈ ప్రాజెక్ట్ ప్రయత్నిస్తుంది. దీని మొత్తం ఖర్చు దాదాపు 22 బిలియన్ యూరోలకు పైగా ఉంటుంది. అయితే, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత భారత్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని 100% పొందునుంది. నిజానికి, ఈ ప్రాజెక్ట్.. భారత్ పాల్గొంటున్న అత్యంత ఖరీదైన మెగా–సైన్స్ ప్రాజెక్ట్. అలాగే, ప్రపంచవ్యాప్తంగా, ఐటీఈఆర్ అనేది భూమిపైన 21వ శతాబ్దంలో చేపట్టబోయే అత్యంత ఖరీదైన సైన్స్ ప్రాజెక్ట్‌గా కూడా గుర్తింపు పొందింది. ఇంత భారీ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన రియాక్టర్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద రిఫ్రిజిరేటర్‌ను భారత్ తయారుచేయడం గర్వించాల్సిన అంశం.ఈ రిఫ్రిజిరేటర్‌ను గుజరాత్‌లోని లార్సెన్ ఒ టూబ్రో రూపొందించింది. దీని బరువు ఏకంగా 3 వేల 800 టన్నులకు పైగా ఉంటుంది. అంటే, కుతుబ్ మినార్ ఎత్తులో దాదాపు సగం అనమాట. కాగా, ఈ భారీ ప్రాజెక్ట్ కోసం, భారతదేశం "ఇన్–కన్డ్" మెటీరియల్‌ను కూడా అందించింది. ఇక, ఈ మొత్తం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయంలో 45% యూరోపియన్ యూనియన్ భరిస్తుండగా.. మిగిలిన సభ్య దేశాలు 9.1% ఖర్చును పంచుకుంటున్నాయి. అలాగే, 45 కి పైగా దేశాల నుండి పది లక్షలకు పైగా విభిన్న భాగాలను సేకరిస్తున్నారు.ఒకటి కేంద్రక విచ్ఛిత్తి.. మరొకటి, కేంద్రక సంలీనం. కేంద్రక విచ్ఛిత్తి అంటే ఒక అణువును రెండుగా విడగొట్టడం. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే రెండు అణువులను కలిపి ఒక అణువును తయారు చేయడం. ఈ రెండు పద్ధతుల్లోనూ అమితమైన శక్తి విడుదలౌతుంది. ఈ ప్రక్రియ ప్రకృతి సిద్ధంగా కూడా జరుగుతుంది. ఉదాహరణకు, సూర్యుడి నుంచి వేడి పుట్టడానికి న్యూక్లియర్ ఫ్యూజనే కారణం. అణు విద్యుత్ కేంద్రాల్లో అణు విచ్ఛిత్తిని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. కాగా, ఈ రెండూ ప్రక్రియలను అణ్వాయుధాల తయారీలో కూడా వాడతారు. అందుకే, చైనా తయారు చేస్తున్న సరిగ్గా ఇలాంటి కృత్రిమ సూర్యుడి గురించి ఆందోళనలు కూడా వస్తున్నాయి.చైనాలోని నైరుతి ప్రాంతంలో ఉన్న మియాన్యాంగ్ సిటీలో భారీ ఎత్తున లేజర్–ఇగ్నిటెడ్ న్యూక్లియర్ ఫ్యూజన్ పరిశోధన కేంద్రాన్ని చైనా నిర్మిస్తోంది. దీనిని, అధునాతన పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తి కోసం మాత్రమే కాకుండా.. అణ్వాయుధాల పరిశోధనా, తయారీని మెరుగు పరచడానికి కూడా వాడే అవకాశం ఉందనీ నిపుణులు భావిస్తున్నారు. అయితే, చైనా రహస్యంగా ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయడం.. ఆధునిక అణు పరిశోధనల్లో చైనా ఎంత విస్తృతంగా పనిచేస్తుందో తెలియజేస్తుంది. సాంప్రదాయ అణు పరీక్షలు అవసరం లేకుండా.. అణ్వాయుధ కేంద్రాన్ని బలోపేతం చేసే ప్రయోగాలకు చైనా సిద్ధమవుతోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.అయితే, ఈ ఫెసిలిటీని.. అణ్వాయుధాల అభివృద్ధి కోసం వాడుతుందా.. లేదంటే, అణు విద్యుత్తు కోసమే వినియోగిస్తుందా అనేది అంతుబట్టడం లేదు. ఈ అనుమానం ఎందుకొచ్చిదంటే.. మియాన్యాంగ్‌లో ఉన్న ఈ ఫెసిలిటీ.. అణ్వాయుధాల రూపకల్పనకు కూడా వాడుకోడానికి అనువుగా ఉంది. ఇక్కడున్న లేజర్–ఇగ్నిటెడ్ ఫ్యూజన్‌లో ఉపయోగించే టెక్నాలజీ.. న్యూక్లియర్ టెస్ట్ నిర్వహించకుండానే అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి, శుద్ధి చేయడానికి పనికొస్తుంది. అందుకే, తాజాగా దీనికి సంబంధించిన ఫెసిలిటీ గురించి శాటిలైట్ చిత్రాలు బయటపడిన తర్వాత ప్రపంచం విస్తుపోయింది.ఈ ప్రక్రియ ద్వారా అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే.. రెండు చిన్న పరమాణువుల కేంద్రకాలు సంలీనం చెంది, ఒకే ఒక పెద్ద కేంద్రకంగా ఏర్పడుతుంది. ఈ ప్రక్రియలో విచ్ఛిన్నమైన ద్రవ్యరాశి ఎనర్జీగా పుడుతుంది. సరిగ్గా, ఇలాంటి కేంద్రక సంలీన చర్య సూర్యుడిలో కూడా నిరంతరం జరుగుతుండటం వలన ఎనర్జీ అనంతంగా పుడుతూనే ఉంటుంది. ఈ చర్యలో రెండు హైడ్రోజన్ పరమాణువులు కలిసి ఒక హీలియం అణువుగా ఏర్పడుతూ అనంత శక్తి వస్తూనే ఉంటుంది.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ...

చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

**డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన :**
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందన్నారు. కేంద్రమే సాయం చేసి ఉండకపోతే.. మనకు మరిన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని చెప్పారు. గతంలో కౌరవ సభ.. ఇప్పుడు గౌరవ సభ అంటూ సీఎం చంద్రబాబు అభివర్ణించారు. అసెంబ్లీ అంటే దేవాలయంతో సమానమని తెలిపారు. అసెంబ్లీలో సోమవారం జరిగిన పరిణామాలు ఒక చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననే వ్యక్తిని.. తన రాజకీయ జీవితంలో చూడటం ఇదే తొలిసారిని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. ప్రతిపక్ష హోదా డిమాండ్ ఏ విధంగా సబబు అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష హోదా మేం ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మా స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలవ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమిగా ఏర్పాడ్డామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచామని.. అదే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో స్లైడ్స్‌తో సోదాహరణగా సీఎం చంద్రబాబు వివరించారు. 2024–25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధికంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.


## గజవాహనంపై కటాక్షించిన...

# భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు..

### నేత్రపర్వంగా బ్రహ్మోత్సవాలు..











శ్రీశైలం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శ్రీశైల పురవీధులన్నీ శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. ఉత్సవాల్లో ఏడో రోజు మంగళవారం ఉదయం చండీశ్వరపూజ, మండపా రాధన, కలశార్చన, శివపంచాక్షరీ, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, రుద్రహోమం, చండీహోమం జరిపించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సాయంకాలార్చనలు హోమాల అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన గజవాహనంపై వేంచేపు చేసి అక్కమహాదేవి అలంకార మండపంలో షోడశోపచార పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించగా.. భక్తుల జయజయ ధ్వానాలు మిన్నంటాయి. గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు, నందిమండపం నుంచి బయలువీరభద్ర స్వామి వరకు ఆద్యంతం వైభవంగా సాగింది. శోభాయాత్రలో చెంచు కళాకారుల జానపదాలు, కోలాటాలు, వేషధారణలు, నృత్యాలు అలరించాయి. అనంతరం కాళరాత్రిపూజ, మంత్రపుష్పం, స్వామిఅమ్మవార్లకు ఆస్థానసేవలు నిర్వహించారు. గజం అంటే ఐశ్వర్యానికి, అంగబలానికి, ఆదిపత్యానికి ప్రతీక. శ్రీశైల శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ లింగ మహాచక్రవర్తి. జయజయ ధ్వానాల నడుమ జగన్మాత భ్రమరాంబిక అమ్మతో కలిసి అధిరోహించి దర్శనమిచ్చారు. గజవాహన సేవలో స్వామి అమ్మవార్లను దర్శించడం వల్ల అష్టైశ్వర్యాలు కలిగి.. కొండంత అండగా ఉంటానని అభయమిస్తున్నట్లుగా భక్తులు విశ్వసిస్తారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ మాడవీధిలోని భ్రామరీ కళావేదికతోపాటు పుష్కరిణి, శివదీక్షా శిబిరాల వద్ద ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు సాగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

**పాగాలంకరణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**
మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన మల్లికార్జున స్వామి పాగాలంకరణ గురువారం అర్ధరాత్రి జరుగనున్నది. ఈ కార్యక్రమంలో రాజకీయ నేతలు, పుర ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు చేయాలని కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. ఈ మేరకు బందోబస్తు ఏర్పాట్లను నంద్యాల ఇన్‌చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఎలాంటి తొక్కిసలాటలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ గజవాహన సేవలో పాల్గొన్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని.. ప్రత్యేక పూజలు చేశారు.

## వైసీపీ సభ్యులను...
# లోకేశ్ బెదిరిస్తున్నారు
### జనసేన ప్రతిపక్ష హోదా తీసుకోవాలి లేదా వైసీపీకి ఇవ్వాలన్న బొత్స



అమరావతి,**చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** : జనసేన కంటే తక్కువ సీట్లు వచ్చిన వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండపడ్డారు. పవన్ కల్యాణ్ కు రాజకీయాలపై అవగాహన లేదని అన్నారు. జనసేన ప్రతిపక్ష హోదా తీసుకోవాలని, లేకపోతే వైసీపీకి ఇవ్వాలని అన్నారు. పవన్ అప్పొజిషన్ లో ఉంటానంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే పదవులను కాపాడుకోవడానికే తాము అసెంబ్లీకి వచ్చామని అంటున్నారని... అది కరెక్ట్ కాదని బొత్స అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అంశాలు సత్యదూరంగా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం అంటూ గవర్నర్ మాట్లాడారని... అది కరెక్ట్ కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం 21 యూనివర్సిటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించిందని... వీసీల రాజీనామాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యులను బెదిరించే విధంగా లోకేశ్ మాట్లాడుతున్నారని బొత్స మండిపడ్డారు. బెదిరింపులకు తాము భయపడబోమని అన్నారు. గ్రూప్–2 పరీక్షల అభ్యర్థులను కూటమి ప్రభుత్వం మభ్యపెట్టిందని దుయ్యబట్టారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటే...
# స్వాగతిస్తాం
### : బండి సంజయ్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే తాము స్వాగతిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కులగణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రేషన్ కార్డుల లెక్క ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల మంది జనాభా ఉన్నారని ఆయన వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 3.7 కోట్ల మంది మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు. మిగిలిన 60 లక్షల మంది ఏమయ్యారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే మంచిదేనని, కానీ ముస్లిం రిజర్వేషన్లు పది శాతం కలుపుకొని 42 శాతం అంటున్నారని, అప్పుడు బీసీలకు 32 శాతమే అవుతుందని ఆయన అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉపాధి రంగాల్లో బీసీలకు ఇప్పటి వరకు 27 శాతం ఇస్తున్నారని, ఇప్పుడు 32 శాతం అంటే ఐదు శాతమే పెరిగినట్లు అవుతుందని విమర్శలు గుప్పించారు. 42 శాతం బీసీలకు అని చెప్పి, 10 శాతం ముస్లింలకు ఇస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో 3.90 కోట్ల ఆధార్ కార్డులు ఉన్నాయని, ఆధార్ కార్డు తీసుకోని వారు మరో 30 లక్షల మందికి పైగా ఉండి ఉంటారని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలోని సుమారు 4.30 కోట్ల జనాభాలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 3.7 కోట్లు అని ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అందుకే కులగణన తప్పు అని చెబుతున్నామని వ్యాఖ్యానించారు.

## జగన్ అసెంబ్లీకి వచ్చి...
# మూసుకుని కూర్చోవాలి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** : వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చిన జగన్ అసెంబ్లీకి వచ్చి మూసుకుని కూర్చోవాలని అన్నారు. ప్రజల తీర్పును స్వాగతించకుండా జగన్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని చెప్పారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు సీనియర్ నాయకుడని... చంద్రబాబుకు జగన్ సమకాలికుడు కాదనే విషయాన్ని ఆయన గ్రహించాలని హితవు పలికారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లే విజయసాయిరెడ్డి వైసీపీ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. చాలా మంది నేతలు వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేవలం అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలో పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించాలని కోరారు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే రఘువర్మను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఉపాధ్యాయుల పట్ల గత వైసీపీ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించిందని... మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు.

### ప్రజా పరిషత్ కార్యలయంలో .....

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: మంగళవారం రోజున ఉదయం 11:00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్య లయం నందు వెదురుకుప్పం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచు లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఇంజ నీరింగ్ అసిస్టెంట్లకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం మరియు %SWPC% షెడ్లు గురించి వాటి నిర్వహణ గురించి విస్తరణ అధికారి వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి %SWPC% షెడ్డు నిర్వహణ మరియు %SWPC% షెడ్ల యందు మౌళిక సదుపాయాలు కల్పించడం మరియు వర్మి కంపోస్ట్ తయారీ, ప్రతి ఇంటి నుండి రోజూ చెత్త సేకరణ చేయుట,ఇంటి పన్నులు వసూలు చేయడం,పేడ దిబ్బలు తొలగిం చడం,ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగు నీటి సరఫరా ట్యాంకులను శుభ్రం చేయడం,పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా చూడడం,వేసవి కాలం నందు త్రాగు నీటి సమస్య లేకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం గురించి గౌరవ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తగు సూచనలు చేయడం జరిగినది.

## సత్యమ్మ తల్లికి విశేష పూజలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: ఎర్ర పాపిరెడ్డిగారి పల్లెలో మంగళవారం సత్తెమ్మ తల్లికి విశేష పూజలు జరిపారు. గ్రామానికి చెందిన మోరే వంశస్థులు తమ కుల దైవమైన సత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి పొంగలి నైవేద్యం సమర్పించారు ప్రధాన అర్చకులు వేద పండితులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదముని రెడ్డి.. సూర్య ప్రకాశ్ రెడ్డి, ముని రెడ్డి.. రామ్మోహన్ రెడ్డి,. కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### దేవళంపేటలో మంచినీటి సమస్య....

## తక్షణమే పరిష్కారం



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 25: గ్రామ పంచాయతీల్లో సమస్యలు నెలకొన్నప్పుడు పరిష్కారంలో కీలకంగా ఉండే పంచాయతీ కార్యదర్శులు సకాలంలో చొరవ చూపితే సమస్య ఎలా తక్షణ పరిష్కారానికి నోచుకుంటుందో తెలిపే సంఘటన ఇది ..పులిచెర్ల మండలం దేవళంపేటలో బోరు మరమ్మత్తు గురి కావడంతో మంచినీటి సమస్య నెలకొన్నది బోరు మరమ్మత్తు గురికావడంతో గ్రామస్తులు సమస్యను పంచాయతీ కార్యదర్శి సంతోష్ కు విన్నవించారు. స్పందించిన కార్యదర్శి సంతోష్ బోరు మోటార్ రిపేర్ తో పాటు పీ వీ సి ట్యాంక్ ను అమర్చి సమస్యను సత్వరమే పరిష్కరించారు సమస్య సకాలంలో పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### మహాశివరాత్రి సందర్భంగా పలమనేరు నుండి.....

## మొగిలి వరకు ఉచిత బస్సు సౌకర్యం

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి25:బుధవారం మహాశివరాత్రి సందర్భం గా తెల్లవారి జామున ఐదు గంటల నుండి మరుసటి రోజు 10 గంటల వరకు మిట్టపైన సరస్వతి కేప్ దగ్గర బస్సులు అందుబాటులో ఉంటాయి ఈ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఈశ్వర్ నాయుడు మూడు ఉచిత బస్సులను పలమనేరు నుండి మొగిలి కి పంపించడం జరుగుతుంది. ఇందుకుగాను ప్రత్యేకంగా ఈశ్వర్ నాయుడు గారికి పలమనేరు ప్రజల తరపున నుంచి ప్రత్యేక ధన్యవాదములు




### అసెంబ్లీలో రెండవ రోజు ప్రజా సంక్షేమంపై క్లుప్తంగా వివరించిన.....

# ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్

## సరిలేరు నీకెవ్వరు.. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి25: వైసీపీ ప్రభుత్వంలో అవినీతి అరాచకం పెరిగింది అభివృద్ధి శూన్యం కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలల్లో ఏం అభివృద్ధి చేసింది.అభివృద్ధి కార్యక్రమా లను వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గవర్నర్ ప్రసంగిస్తుండగానే పేపర్ను చించి వేయడం మంచి పద్ధతి కాదు వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే వ్యవసాయ రంగంలో వృద్ధిరేటు 22. 86 ఉనింది అదే గత వైసిపి ప్రభుత్వం లో 10.22 ఉనింది టిడిపి ప్రభు త్వంలో ఆక్వాకల్చర్ రంగంలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది.వైసిపి ప్రభుత్వంలో వ్యవసాయ భూముల్లో కోవడం రైతులను ఇబ్బంది పెట్టడం జరిగింది. అలాగే ఆక్వా కల్చర్ ఫిష్ కల్చర్ లో మనం నెంబర్ వన్ గా ఉన్నాం 2014 నుంచి 2019 వరకు మనం అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నా విద్య కోసం ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రోత్సహిస్తూ విద్యా రంగానికి మన మంత్రి లోకేష్ ఉన్న స్థానా నికి తీసుకెళ్తున్నాడు, గత ప్రభుత్వంలో నాడు నేడు పేరుతో దోపిడీలు దోచుకోవడం దాచుకోవడానికి జరిగింది. మన ప్రభుత్వం లో 200 స్కూల్ హద్దులు ఏర్పాటు చేస్తున్నాం దేశంలో ఎక్కడా చేయని విధం గా విద్యార్థులు తల్లిదండ్రులు వారి సమస్య తెలుసుకోవడానికి తల్లిదండ్రుల సమావేశం అని నిర్వహించడం మంత్రి లోకేష్ కే సాధ్యం ఇరిగేషన్ కు టాప్ ప్రియారిటి ఇస్తున్నాం అని అసెంబ్లీలో సరిలేరు నీకెవ్వరు అనే విధంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వివరించారు.

# ఘనంగా శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: శ్రీనివాసుల రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఎస్ఆర్ పురంమండలం మూలూరు గ్రామానికి చెందిన శ్రీఇరగలమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి జన్మదినం సందర్భంగా కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వినాయక స్వామి సేవలో పాల్గొ న్నారు. వేద పండితులు ఆశీర్వదించారు. అలాగే తమిళనాడు తిరుత్తని మురుగన్ స్వామివారిని దర్శించుకున్నారు. సాయం త్రం యల్లంపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మూలూరు చెరువు ఆయకట్టు చైర్మన్ ఉమాపతి రెడ్డి చిరంజీవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి నిరంజన్ రెడ్డి నోమేష్ రెడ్డి భూపతిరెడ్డి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు హైడ్రోఫోనిక్ యూనిట్



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి పాఠశాలకు హైడ్రోపోనిక్ యూనిట్ డాక్టర్ పావులూరి మురళీధర్ నాయుడు కుమారుడు పావులూరి శ్రీనివాసులు నాయుడు అందజేశారు. దీని గురించి వివరిస్తూ ఈ యూనిట్ అతి తక్కువ వ్యవసాయ భూమిలో ఎక్కువ దిగుబడిని సాధించడానికి వీలవుతుందని తెలియ జేశారు. దీనికి పంట పండడానికి మట్టి అవసరం లేకుండానే కేవలం నీటితోనే పంటలు పండుతాయని 20 ఎకరాల భూమిలో పండించే పంటను కేవలం ఒక ఎకరాలోనే ఈ యూనిట్ ఉపయోగించి అంత దిగుబడిని సాధించవచ్చు అని తెలియజేశారు దీనికి నీటి వినియోగం కూడా చాలా తక్కువ అని తెలియ జేశారు.నేటి సమాజంలో చాలామంది విద్యార్థులు వ్యవసాయ రంగానికి మొగ్గ చూపడం లేదని కానీ వ్యవసాయ రంగంలో మెలుకువలు నేర్చుకుంటే అనేక లాభాలు పొందవచ్చు అని తెలియజేశారు గతంలో ఈ యూనిట్ ను ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి గురించి వివరించినప్పుడు వారు అభినందనలు తెలియజేస్తూ ఈ పరికరమును రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయాలని ఆకాంక్షించారు,అని తెలిపారు విద్యార్థులు ఏదైనా సరే వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని అందులో నిష్ణాత్తులు గా ఎదగాలని జీవితంలో డబ్బు సంపాదన నిజమైన విజయం కాదని తాను ఎంచు కున్న రంగంలో సంతోషంగా జీవించగల గడమే నిజమైన విజయమని తెలియ జేశారు, తర్వాత వక్తలు ప్రసంగిస్తూ పావు లూరి వంశస్తులకు చౌడేపల్లి మండల ప్రజలు రుణపడి ఉన్నారని తెలియజేశారు వైద్యశాలకు పాఠశాలకు పోలీస్ స్టేషన్ కు స్థలదాత పావులూరి మునస్వామి నాయు డు పావులూరి శ్రీనివాసులు నాయుడుని తెలియజేశారు ప్రస్తుతం పాఠశాలలో నెలకొల్పిన ఉద్యానవనమును ల్యాబ్ ను డాక్టర్ మురళీధర్ నాయుడు వితరణ చేశారని వక్తలు కొనియాడారు.ఈ సంద ర్భంగా పావులూరి శ్రీనివాసులు నాయు డుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనం గా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి, నాదముని నాయుడు,రవీంద్ర సురేంద్ర, యుటిఎఫ్ లీడర్ జగన్మోహన్ రెడ్డి,మురళి, ఈశ్వర్,మధుసూదన్ రెడ్డి, శివశంకర్ రెడ్డి,సుధాకర్,అమర్నాథ రెడ్డి,రమణప్ప ఈశ్వర్,విజయలక్ష్మి సుదర్శన్,సోమశేఖర్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసిన.....

## శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు





శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25:శ్రీకాళహస్తి పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు సూచించారు. వచ్చే నెల 17వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు శ్రీకాళహస్తి మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షసామాగ్రి పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన ఓబులాయపల్లిలో 18మంది, బీవీపురంలో 13మంది, వాంపల్లిలో 25మంది, వేడాంలో 49మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా లక్ష్యం ఏర్పాటు చేసుకుని పట్టుదలతో చదివితే సులభంగా తాము అనుకున్న గమ్యం చేరుతారన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమన్నారు. ఈ విషయం గుర్తెరిగి విద్యార్థులు బాగా చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోటేశ్వరబాబు కోరుకున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమం చేస్తున్నట్లు కోటేశ్వరబాబు ఈ సందర్భంగా చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సోమవారంతో శ్రీకాళహస్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులందరికీ విద్యాసామగ్రిని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబులాయపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాధిక్ భాష, బీవీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ కుమార్, వాంపల్లి ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రాజు, వేదాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీపీ చలం పాల్గొన్నారు.

### 5బోయకొండ గంగమ్మను దర్శించుకున్న......

## పలమనేర్ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి,చల్లా రామచంద్రారెడ్డి



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: చౌడేపల్లి మండలం బోయకొండ నందు వెలసిన ప్రముఖ పుణ్య క్షేత్రమైన బోయ కొండ గంగమ్మ ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారిని దర్శించుకున్న పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి అమ్మ ప్రేమలత మరియు బంధువులు.వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజలు నిర్వహించి,సత్కరించి అమ్మవారి జ్ఞాపిక ను అందజేసారు. కార్యక్రమములో చౌడే పల్లి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి)ఆలయ ఈఓ ఉపాకమీషనర్ ఏకాంబరం మండల నాయకులు పాల్గొన్నారు.

### యువతరం సేవా సమితి సభ్యులకు.....

## టీషర్టు వితరణ



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: శ్రీకాళహస్తి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని యువతరం సేవా సమితి సభ్యులకు టీ షర్ట్ లను శుభమస్తు షాపింగ్ మాల్ యాజమాన్యం తరపున అందజేశారు. శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి సమక్షంలో ప్రారంబించారు. శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి సమక్షంలో 120 టీషర్టు లను యువతరం సభ్యులు లకు అందజేశారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు యువతరం సేవా సమితి స్వచ్ఛంధ సేవ కులకి టీ షర్టు అందజేస్తున్న శుభమస్తు షాపింగ్ మాల్ యాజమన్యం కి ధన్య వాదాలు తెలిపారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు తమ వంతు సేవ కార్య క్రమాలు ముందుకు వస్తున్న యువతరం సేవా సమితి సభ్యులను ఆలయ కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి అభినందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### బాల్య వివాహల నిర్మూలన కోసం.....

## స్కౌట్స్ అండ్ గైడ్స్



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాల్య నిర్మూలించాలంటూ శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భారీ ర్యాలీని చేపట్టారు. సుమారు 300 మంది స్కౌట్స్, గైడ్స్ రోవర్లు, రేంజర్లు ప్ల కార్డులు చేతపట్టుకుని పట్టణ వీధులలో వద్దు వద్దు బాల్య వివాహలు వద్దు బాల్యం వయస్సులో పుస్తెల భారం వద్దంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీని శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహామూర్తి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయస్సులో వివాహలను చేయడం చట్ట రీత్యా నేరమని, అట్లు ప్రోత్సాహంచిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమీషనర్లు ఎం ఎం రెడ్డి, టి. రమేష్ బాబు, యూత్ చైర్మన్, లైఫ్ మెంబెర్ ఎస్ బీ కిషోర్, అజారుద్దీన్, గైడ్ కెప్టెన్లు, పద్మావతి, నిర్మల, సరిత, జీవ, స్కౌట్ మాస్టర్లు, స్కౌట్స్ మాస్టర్లు మురళి, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, విద్యాసాగర్, సుబ్రహ్మణ్యం, ధనుష్, మణికంఠ, రోవర్ లీడర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ భార్యపై దాడి

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: మహిళపై ఓ వ్యక్తి దాడి చేసిన సంఘ టన ఎస్ఆర్ పురం మండలంలోని దిగువకమ్మకండిగా గ్రామంలో సోమ వారం రాత్రి చోటు చేసుకున్నది. బాధితురాలు సుబ్బలక్ష్మి కథనం మేరకు తన భర్త వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గా కమ్మ కండిగ పంచాయతీలో విధులు నిర్వ హిస్తున్నాడు, తన భర్త వెంకటేష్ పై దిగువ కమ్మకండిగా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అవినీతి ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు దీంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు సోమవారం జిల్లాస్థాయి అధికారులు కమ్మకండిగా పంచాయతీ ప్రజలను విచారించారు. ఈ విచారణలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పై ఎటువంటి ఆరోపణలు రాకపోవడంతో జిల్లా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ కు క్లీన్ చీట్ ఇచ్చారు దీనిని జీర్ణించుకోలేని రమేష్ నాయుడు అతని తమ్ముడు ఇద్దరు కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ భార్య సుబ్బలక్ష్మి పై దాడి చేయడం, జరిగింది దీనితో సుబ్బలక్ష్మి ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

### ద్విచక్ర వాహన చోదకులు సిరనాస్త్రం.....

## తప్పకుండా ధరించాలి ఎస్సై నరేష్



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: సోమవారం నాడు శాంతిపురం - వి.కోట జాతీయ రహదారి లోని తులసి నాయనపల్లి సమీపంలో సోమవారం ఉదయం రాళ్ళబూదుగూరు ఎస్.ఐ.నరేష్ తన సిబ్బంది తో కలిసిద్విచక్రాల వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపేవారు తప్పకుండా సిరనాస్త్రం (హెల్మెట్)ధరించాలి అని ఆయన సూచించారు.అట్లు లేని పక్షంలో చట్టప్రకారం ఖఠినం గా వ్యవహరిస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా నడిపి వికోట నుండి శాంతిపురం వరకు జాతీయ రహదారిపై కనీసం నెలకు రెండు ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పోలీసుల కు సహకరించి, ప్రమాదాల బారినుండి తమ ప్రాణాలను కాయపాడుకోవాలి.అని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరమేష్, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం రైతుకు వరం

### బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ తులసి నాథ్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: ప్రకృతి వ్యవసాయం రైతుకు వరమని బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ తులసి నాథ్ అన్నారు. మంగళవారం కుప్పంలో రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పలు రకాల కూరగాయలు . రైతు సేంద్రీయ పద్ధతి ద్వారా పండించిన పంటలు ఆదరణ పొందుతాయన్నారు. ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు వినియోగించుకోవాలని సూచించారు. సందర్భంగా మన రకాల ఉత్పత్తులను పరిశీలించిన ఆయన తాజా కూరగాయలను పంపిణీ చేశారు.

### కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ....

## పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం




శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శాంతిపురం మండలంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల(బాలుర) పాఠశాలలో పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ఎం.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి అని అన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి చదివే 38 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ని అందించారు.పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా క్రీడలు నిర్వహించి వారికి మెడల్స్ అందించారు. విద్యార్థులు డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విక్రమ్,మాజీ ఎంపీపీం స్కూల్ చైర్మన్ పుష్ప ,కళ్యాణ్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, మాజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,విజలాపురం ప్రిన్సిపాల్ రాజేంద్ర, ఉపాధ్యాయులు, పి ఈ టి లు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బతికిన బతుకమ్మ కుంట


హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు కుంటల సంరక్షణ పునరుద్ధరణలో.. హైడ్రా మరో విజయం సాధించింది. బఫర్ జోన్లలో నాళాలపైన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తున్న హైడ్రా.. అంబర్ పేట్ బతుకమ్మ కుంటలో తవ్వకాలు చేపట్టింది. మోకాల లోతు తవ్వగానే బతుకమ్మ కుంటలో నీళ్లు వచ్చాయి. దీంతో బతుకమ్మకుంట బ్రతికే ఉందంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా పుణ్యమా అంటూ అంబర్ పేట్‌లోని బతుకమ్మకుంట బయటపడింది. కబ్జా చెర వీడడంతో దీని అభివృద్ధి పైన హైడ్రా దృష్టి పెట్టింది. ఇళ్లను కూల్చకుండా కుంటపైనే దృష్టిపెట్టింది. ఆ తర్వాత చెత్త, మొక్కల్ని తొలగించిన అధికారులు తాజాగా చెరువులో పూడిక తీయడం స్టార్ట్ చేశారు. బుధవారం జేసీబీలు కేవలం అడుగున్నర తవ్వగా లోపల నుంచి వాటర్ ఉబికి వచ్చాయి. ఈ దృశ్యాన్ని చూస్తున్న స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ.. కుంట అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చారుబడాబాబుల కబ్జాలకు గురై కుంట ఎండిపోయి జీవం పోయిందనుకున్న బతుకమ్మ కుంట బ్రతికే ఉందని తెలిసి స్థానికులు చేరుకుంటున్నారు. ఆ కుంటలో మోకాళ్ల లోతు మట్టి తీయగానే బిరబిర గంగమ్మ బయటకు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల కొందరు ఇది బతుకమ్మకుంట కాదు.. మా స్థలమని నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


# శివుని సేవలో వెలుగు పూలు

### జిగేల్మంటున్న కరెంటు దీప కాంతులు-కనువిందు చేస్తున్న లేజర్ లైటింగ్

### శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల్లో వెలుగుల రాజసం







శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: శ్రీకాళహస్తి చీకటిని పారదోలే వెలుగులు అజ్ఞానాంధకారాన్ని వెడలగొట్టే విజ్ఞానపు దివ్వెలు. దీపమంటే జ్ఞానం. దీపమంటే ఆధ్యాత్మిక విజ్ఞానం. అందుకే దీపానికి హైందవ సంప్రదాయంలో ప్రథమ స్థానం. ఏ ఉత్సవం జరిగినా వెలుగుల రాజసం ఉట్టిపడుతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో వెలుతురు పువ్వులు శ్రీకాళహస్తీశ్వరుని పాద సేవ చేసుకుంటున్నాయి. తోరణాలుగా వీధులలో వేలాడి, కటౌట్లుగా ఆకాశమెత్తు నిలిచి విద్యుత్ వెలుగులు జిగేల్మంటున్నాయి. శివుడు, పార్వతీదేవి, కాళీమాత, వినాయకుడు . ఒకరనేమిటి సకల దేవాధిదేవతలు వెలుగుల రూపాలై కనువిందు చేస్తున్నారు. ఆలయం లోపలే కాదు అవరణ, పరిసరాలు, పట్టణమంతా విద్యుద్ధీపకాంతులే. కనులు మిరుమెట్లుగొలిపే కాంతులు. రాజగోపురం నుంచి ఆలయ పరిసరాల్లో లేజర్ కిరణాల వెలుగులు ప్రత్యేక అకర్షణగా నిలిచి కనువిందు చేస్తున్నాయి. ఇలా శ్రీకాళహస్తీశ్వరాలయం, పట్టణం వెలుతురు పువ్వులు వెదజల్లిన దివ్యధామమే విలసిల్లుతోంది. ఈ వెలుతురు పువ్వులు వెదజల్లే ఆధ్యాత్మిక కాంతులతో భక్తుల మనస్సులు ప్రశాంతమై, పవిత్రమై ప్రకాశిస్తున్నాయి. ఆ నిటలాక్షుని సేవలో తరించి పునీతమవుతున్నాయి. ఇది వరకెన్నడూ లేనివిధంగా ఈ సారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంకల్పించారు. ప్రత్యేక అకర్షణ తీసుకురావాలనే లక్ష్యంగా చేసిన పనులతో ఇప్పుడు ఆ కరెంటు దీపాలు, దేవతామూర్తుల వెలుగులు కనువిందు చేస్తున్నాయి. ప్రతియేటా ఈ లైటింగ్ టెండర్ల పేరుతో లక్షలాది రూపాలు ఖర్చు చేసేవారు. కానీ ఈ సారి తన స్నేహితుడైన ఏఎంఆర్ నిర్వాహకులతో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంప్రదించారు. వారి ఈ విద్యుద్దీపాలంకరణపై చర్చించారు. వారు విరాళంగా కోటి రూపాయలు ఇవ్వడంతో కరెంటు దీపాలాంకరణలో నిష్ణాతులైన ముంబాయిలోని భరత్ లైటింగ్ సంస్థను సంప్రదించారు. వారి ద్వారా శాశ్వత కరెంటు దీపాలను ఏర్పాటు చేశారు. ఆలయం లోపల నుంచి బయట, పరిసరాలు, నాలుగు గోపురాల నుంచి రాజగోపురం వరకు ఇలా పట్టణమంతా విద్యుద్దీప కాంతులను నింపేశారు. పండుగంటే ఇలా ఉండాలనేట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వెలుగుల రాజసం ఉట్టిపడుతోంది.


### చిత్రలేఖన పోటీలు ద్వారా .....

## శాస్త్రీయ నామానాలను దృశ్యకరించవచ్చు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 25: చిత్రలేఖన పోటీల ద్వారా శాస్త్రీయ నమూ నాలను దృశ్యకరించవచ్చునని హెచ్ఎం శ్రీవాణి అన్నారు.పులిచెర్ల మండలం కల్లూ రుజిల్లా పరిశ్రమతో పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత ప్రదర్శిం చారు.రాబోవు"జాతీయ సైన్సు దినోత్సవా న్ని" పురస్కరించుకుని జ సైన్స్ ఉపాధ్యా యులు వెంకట సిద్ధులు,రాజేంద్ర,వేణు గోపాల్,రహమత్ భాష,చంద్రబాబు,గుర వయ్య,నవాబ్ జాన్,రేణుకాదేవి పర్యవే క్షణలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు మాట్లాడుతూ ఇలాంటి చిత్రలేఖన పోటీలు శాస్త్రీయ అంశాలలో నిర్వహిం చడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక త ,పరిశీలన జ్ఞానం, భావవ్యక్తీకరణ ,సైన్స్ పట్ల మక్కువ పెరగడం,చిత్రాల ద్వారా సైన్స్ అంశాలను విశ్లేషించడం ,చిత్రాలు వెనుక ఉన్న శాస్త్రీయ పరిజ్ఞానం తెలుసు కోవడం,సైన్సు నమూనాలను దృశ్యేకరిం చడం,జంతువుల మరియు మానవుల లో జరిగే వివిధ రకాల వ్యవస్థ గురించి తెలు సుకోవడం గురించి దృశ్యాల ద్వారా చక్క గా అవగతం చేసుకోగలరని తెలిపారు.

## ఘనంగా శ్రీ ప్రసన్న అంగాల పరమేశ్వరి జాతర.





శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం బోయినపల్లి గ్రామంలో శ్రీ అంగాల పరమేశ్వరి దేవాలయ కుంభాభిషేకం ఘనంగా జరిగిందని ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస శివరాత్రి సందర్భంగా శ్రీ ప్రసన్న అంగాల పరమేశ్వరి అమ్మవారి ఆలయ కుంభాభిషేకం వేద పండితులతో అగ్నిగుండం ఏర్పాటు చేసి ఘనంగా హెూమాలు నిర్వహించడం జరిగిందని. అదేవిధంగా అమ్మవారి ఆదేశాల మేరకు ప్రతి అమావాస్యనాడు శ్రీ అంగాల పరమేశ్వరి అమ్మవారి స్మశాన కొల్లి కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# సైలెంట్‌గా జిల్లా టూర్లలలో జగన్

గుంటూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటిపోయింది కానీ ప్రతిపక్ష నేతగా జగన్ తన మార్క్ చూపించడంలో విఫలమయ్యారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఆయనకు లేనప్పటికీ ఏపీలో ఉన్న ఏకైక ప్రతిపక్ష నేత మాత్రం ఆయనే. దానికి తగ్గట్లుగా పోరుబాట ఎంచుకుంటారని.. అనుకున్నారు కానీ ఆయన నింపాదిగా ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే వరకూ వేచి చూడాలని అనుకున్నారు. అందుకే కార్యకర్తలను పరామర్శించేందుకు ఆయన జిల్లాల టూర్ పెట్టుకున్నారు. కానీ దాని గురించి ఇప్పుడు మాట్లాడటం లేదు. కానీ ప్రజా సమస్యలపై మాత్రం మెల్లగా పర్యటనలు ప్రారంభించాలని డిసైడయ్యారు. జగన్ రెండు రోజుల కిందట బెంగళూరు నుంచి వచ్చారు. రాగానే విజయవాడలో వంశీ ని జైలులో పరామర్శించారు. అక్కడ ఓ పాప ఆయన కోసం ఏడవడం.. ఆ పాపతో సెల్ఫీ దిగడం వంటి కార్యక్రమాలతో జగన్ మళ్లీ తన రాజకీయం ప్రారంభించారని వైసీపీ నేతలు అర్థం చేసుకుననారు. వెంటనే గుంటూరులో మిర్చి రైతుల పరామర్శకు అని వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్క చేయలేదు. అనుమతి లేని పర్యటనకు పోలీసులు కూడాపెద్దగా బందోబస్తు ఏర్పాటు చేయలేదు. అక్కడ ఆవేశంగా చంద్రబాబుపై విమర్శలు చేశారు. మిర్చి కోరు కారణంగా ఇబ్బంది పడినప్పటికీ కొంత మంది రైతులతో మాట్లాడి వెళ్లారు. అక్కడ కూడా జగన్ మార్క్ కనిపించింది. జగన ఇటీవలి కాలంలో ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు. వారానికి మూడు లేదా నాలుగు రోజులు తాడేపల్లిలో ఉంటున్నారు. దానికి సంబంధించి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు కానీ ఏపీకి వచ్చిన రోజుల్లో తాడేపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించేవారు. అయితే ఇక నుంచి ఓ జిల్లా పర్యటనకు వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రజాసమస్యలను తీసుకుని ఆ సమస్య పరిశీలనకు జగన్ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. తన ప్లాన ను బయట పెట్టలేదు కానీ అన్ ప్లాన్డ్ గానే ఆయన ప్రజల్లోకి వెళ్తే మంచి స్పందన వస్తుందని కొత్తగా వ్యూహకర్తలు ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

### స్వామి త్యాగరాజ ఆరోధోత్సవాలు నిర్వహించిన.....

## ఇండియన్ ఫైప్ ఆర్ట్స్ సొసైటీ

### సామూహిక పంచరత్న కృతుల ఆలాపన

### స్వామి త్యాగరాజ స్వామీజీ కళాకారుల అర్పించిన

### నివాళికి పరవశించిన అభిమానులు



కాణిపాకం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 25: సాంప్రదాయ లలిత కళల వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్న ఇండియన్ ఫైప్ ఆర్ట్స్ సొసైటీ (ఐ ఎఫ్ ఏఎస్) చెన్నైలో అతి పురాతన సభగా గుర్తింపు పొంది లలిత కళలను ప్రజల్లోనూ యువకుల్లోనూ ప్రత్యేక సంప్రదాయ సంగీతాన్ని ప్రోత్సహిస్తూ వార్షిక త్యాగరాజ ఆరాధోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంగీత విద్వాంసులు పాల్గొని త్యాగరాజ స్వామి విరిచిత పంచరత్న కృతులను ఆలపించారు. కర్ణాటక సంగీత మూర్తులతో త్యాగరాజ స్వామితో పాటు ముత్తుస్వామి దీక్షితార్ శ్యామ శాస్త్రిలు ఉన్నారు. తమిళనాడు తంజావూర్ జిల్లాలోనీ తిరువయ్యలో ప్రతి సంవత్సరం ఆయనను స్మరిస్తూ పంచరత్న కృతులను ఆరాధించడం పరిపాటి అదే సమయంలో దేశంతో పాటు ప్రపంచంలోని అన్ని నగరాల్లో పంచరత్న కృతులను ఆలాపించడం జరుగుతుంది. ఇండియన్ ఫైప్ ఆర్ట్స్ సొసైటీ సంప్రదాయ కర్ణాటక సంగీతాన్ని యువతకు ఆసక్తి పెంపొందించేలా చేస్తూ త్యాగరాజ ఆరాధోత్సవాలను ఈ ఏడాది ఎత్తి రాజా కళ్యాణ మండపంలో నిర్వహించి సంగీత లలిత కళ ఉత్సవాన్ని జరిపింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పేరుపొందిన కర్ణాటక సంగీత విద్వాంసులు పలువురు ఏకమై పంచరత్న కృతులను ఆలపించారు. గాత్ర విధ్వంసులతో పాటు వయోలిన్, మృదంగం, ఘట్టం, మోర్సింగ్, కంజీర విధ్వంసులు 70 మందికి పైగా పాల్గొని పంచరత్న కృతులను ఆలపించారు. వారిలో ప్రఖ్యాత విధ్వాన్సులైన శ్రీయుతులు శ్రీముషీమ్ ఏ రాజారావు, నర్మదా, భూషిని కళ్యాణ రామన్, అయ్యర్ సిస్టర్స్, మధువంతి బద్రి, స్వాతి శ్రీ, గీతా రాజా, కలకత్తా, శంకర్, శ్రీ రంజిని కౌశిక్, పిఎస్ ఆముదు, తిరుచ్చి, కే .మురళి, తిరువిడైమరదూర్ ఎస్. రాధాకృష్ణన్, కరూర్ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ముందుగా త్యాగరాజ స్వామి చిత్రపటానికి హారతి ఇచ్చి ప్రార్థనలతో ప్రారంభం కాగా కళాకారులు పంచరత్న కృతులను సమ్మోహనంగా ఆలపించి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో యువ కళాకారులు భావోద్యాలకు కాగా, సంగీత అభిమానులు ఉత్సాహంగా సంగీతాలపనకు మైమరిచారు, వారిలో సంగీత రసికులతో పాటు, బాల కళాకారులు తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు, ఇండియన్ ఫైప్ ఆర్ట్స్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఉన్నారు. శ్రీయుతులు అధ్యక్షులు రామచంద్రన్, కార్యదర్శి డాక్టర్ ఆర్. రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు.

## ఒక్క రోజే ప్లీనరీ

కాకినాడ : జాతీయ పార్టీ అయినా ప్రాంతీయ పార్టీ అయినా ప్లీనరీ అంటే ఆ పార్టీ కార్యకర్తలకు అభిమాన శ్రేణులకి పండగనే చెప్పాలి. సాధారణంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లీనరీలు ఏర్పాటు చేస్తుంటారు పార్టీల అధినేతలు. పార్టీ శ్రేణులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడానికి ప్లీనరీలను ఏర్పాటు చేస్తాయి రాజకీయ పార్టీలు. పవన్ కళ్యాణ్ లాంటి విపరీతమైన జనాకర్షణ ఉన్న నాయకుడు తన పార్టీకి ప్లీనరీ ఏర్పాటు చేస్తే ఆయన అభిమానులకు కార్యకర్తలకు ఎంతటి ఉత్సాహం ఉంటుందో చెప్పనక్కర్లేదు. ఇప్పుడు జనసేన నేతలు, ఆయన అభిమానులు దాని కోసమే ఎదురు చూస్తున్నారు. పార్టీ స్థాపించిన పదేళ్లకు అధికారంలోకి వచ్చాం ప్లీనరీ ధూంధాంగా చేస్తారని రెండు రాష్ట్రాల్లోని జనసైనికులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉన్నారు. ఇదిగో అదిగో అంటూ చాలా కాలం నుంచి వారిని ఊరిస్తూ వచ్చిన పార్టీ చివరకు విషయాన్ని చాలా కూల్‌గా చెప్పేసింది. ఈసారి పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయబోతున్నారని పేర్కొంది. అయితే అందులో కూడా భారీ ట్విస్ట్ ఇచ్చింది జనసేన అధినాయకత్వం. కొద్ది కాలంగా ప్రచారంలో ఉన్నట్టు మూడు రోజులు కాకుండా కేవలం ఒక్కరోజుకే ప్లీనరీని పరిమితం చేసింది. నిన్న మొన్నటి వరకు పిఠాపురంలో ఈ ప్లీనరీ మూడు రోజులు పాటు జరుగుతుంది జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై జనసేన హైకమాండ్ నీళ్లు చల్లి ఒక్క రోజుకే పరిమితం కావడంతో జన సైనికుల్లో నిరాశ కనిపిస్తోంది.అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న పార్టీ ప్లీనరీ అందులోనూ అధినాయకుడు పవన్ కళ్యాణ్ రికార్డు మెజారిటీతో గెలిచిన పిఠాపురంలో తొలి ప్లీనరీ. జన సైనికులు ఆనందంతో ఉప్పొంగిపోవడానికి ఈ ప్రకటన చాలు. మొదట్లో దానికి అనుగుణంగానే మూడు రోజులపాటు అంటే మార్చి 12 నుంచి 14 వరకు ప్లీనరీ జరుగుతుందని భావించారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ ప్రతినిధులతో సమావేశం, శ్రేణులకు దిశా నిర్దేశం జరిగిపోయింది. జన సైనికులను ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ అందులో పవన్ ప్రసంగం ఇలా పక్కా ప్లాన్‌తో మూడు రోజుల పాటు ప్లీనరీ సంబరం జరుగుతుందని అంతా భావించారు. ఈవిషయాన్ని జనసేన ముఖ్య నేతలు నాదెండ్ల మనోహర్ సహా ఇతర కీలక నేతలు జనవరిలోనే ప్రకటించారు. కాని సడన్‌గా ప్లీనరీ ఒక్కరోజే జరుగుతుందని జనసేన నుంచి ప్రకటన వెలువడింది. పార్టీ ఆవిర్భవించిన మార్చి 14 బహిరంగ సభ ఉంటుందని ప్రస్తుతానికి స్పష్టత వచ్చింది. పార్టీ ప్రతినిధుల సమావేశం అదే రోజు ఉదయం పూట జరుగుతుందా లేక అది రద్దు అవుతుందా అని దానిపై ప్రస్తుతానికి స్పష్టత రాలేదు.ఇటీవల పవన్ కళ్యాణ్ అస్వస్థతకు లోనైనట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్‌కి ఆయన అటెండ్ కాలేదు. అలాగే "జనంలోకి జనసేన" కార్యక్రమంలోనూ ఆయన పాల్గొన లేదు. ప్రస్తుతానికి ఆయన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నారు. ఎక్కువగా స్ట్రెస్ తీసుకోవడం లేదని సమాచారం. ఒకవేళ ఇదే కారణమా లేక మరేదైనా ఆలోచనో తెలియదు. కానీ మూడు రోజులు జరుగుతుందని చెప్పిన ప్లీనరీ ఒక్క రోజుకే పరిమితం కావడం మాత్రం తమ అధినాయకుడు మూడు రోజులు పాటు తమతోనే ఉంటాడు అని భావించిన జన సైనికులకు కాస్త నిరాశ కలిగించే అంశమే.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036